



గురువారం
15 - 8 - 2024
సంపుటి : 20 సంచిక : 335
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-



www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.






ఇది చరిత్ర ఎరగని సాయం - మన రైతన్నల శ్రమకు న్యాయం

ప్రచురించిన వారు: వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం

WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, ఆగస్టు 15, 2024 | సంపుటి - 20 | సంచిక 335 | వెల - 6 | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

- హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం
- నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, నినాదం:**

తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరోవైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్ల కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి లైన్ క్లియర్ అయ్యింది.



www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
15 - 8 - 2024
సంపుటి : 20
సంచిక : 335
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## తెలంగాణ హెడ్‌కానిస్టేబుల్‌కు ప్రెసిడెంట్ మెడల్.. అభినందించిన డీజీపీ



**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు చెందిన ఓ హెడ్ కానిస్టేబుల్‌కు ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ పతకం దక్కింది. మాదాపూర్ సీసీఎస్‌లో పనిచేస్తున్న యాదయ్య అనే హెడ్ కానిస్టేబుల్ కు ఈ అవార్డు రావడం పట్ల రాష్ట్ర డీజీపీ జితేందర్ అడిషనల్ డీజీపీ సంజయ్‌కుమార్, ఐజీలు విజయ్ కుమార్, రమేశ్ అభినందించి, శాలువాతో సన్మానించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గాలింపు చేపట్టిన హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, కానిస్టేబుళ్లు రవి, దీబేష్ కేసును చాలెంజ్‌గా తీసుకుని సీసీ ఫుటేజీలు, బాధితురాలి వాంగ్మూలం ప్రకారం విచారణ ప్రారంభించారు. జులై 26వ తేదీన బొల్లారం ఎక్స్‌రోడ్‌లో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా వారిపై మారణాయుధాలతో దాడులు చేశారు.




WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, ఆగస్టు 15, 2024 | సంపుటి - 20 | సంచిక 335 | వెల - 6 | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.









WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఆగస్టు 15, 2024 | సంపుటి - 20 | సంచిక 335 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## నేడు సీతారామకు
# ప్రారంభోత్సవం

- సిఎం చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ
- వైరాలో భారీ రైతు సభ..చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల

జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు.

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్14(నినాదం):**

స్వాతంత్ర్యదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారరంభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. . రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్‌ల వద్ద మంత్రులు పర్యటించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్–2 ట్రయల్ రన్‌ను మంత్రులు ప్రారంభించారు.



### దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ

దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుణ మాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. జులై 18న తొలి విడుతగా 11,4,412 మంది రైతులకు రూ.6034.97 కోట్ల నిధులను విడుదల చేసింది. తొలివిడతలో లక్ష వరకు రుణాలను ఏకకాలంలో మాఫీ అయ్యాయి. అలాగే జూలై 30 అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ నిధులను సర్కార్ విడుదల చేసింది. రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ అయ్యాయి. అలాగే మూడో విడతలో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు రుణాలను సర్కార్ మాఫీ చేయనుంది. ఈక్రమంలో సిఎం రేవంత్ పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేశారు.

## ఖనిజ సంపదపై రాయల్టీ
# వాపస్ చేయాలి

- బకాయిలు తీసుకునే హక్కు రాష్ట్రాలకు ఉంది
- కేంద్రం 12 ఏళ్లలోపు బకాయిలు చెల్లించాలి
- సుప్రీం తీర్పుతో రాష్ట్రాలకు తిరిగి హక్కులు

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(నినాదం):**

ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది.



కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే.. వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది.

## దత్తత పేరుతో మనవడిని అమ్మేసిన నాయనమ్మ

**తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

ఖమ్మం:

మనవడు, మనవరాల్లు అంటే అందరికీ మక్కువ ఎక్కువ. వారిని ఎంతో గారాబంగా చూసుకుంటారు. కానీ ఇక్కడ మాత్రం ఓ నానమ్మ... మనవడు అన్న కనికరం లేకుండా అమ్మకానికి పెట్టేసింది. ఖమ్మం జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని రఘునాథ పాలెంలో సొంత మనవడినే అమ్మేసింది నాయనమ్మ. మనవడిని దత్తత పేరుతో హై డ్రామాకు తెరతీసింది. ఖమ్మంలో ఓ కార్పొరేటర్ భర్త సహకారంతో హైదారాబాద్‌వాసికి దాదాపు రూ. 5 లక్షలకు అమ్మకానికి పెట్టేసింది. ప్రేమ వివాహం చేసుకున్న కొడుకు సాయి 2023లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అయితే అప్పటికే సాయికి ఓ కొడుకు ఉన్నాయి. కొడుకు చనిపోయినా మనవడు ఉన్నాడని మురిసిపోకుండా సదరు నాయనమ్మ వాడిని అమ్మేసింది. దత్తత తరువాత 5లక్షలకి చిన్నారిని అమ్మేసిందంటూ కోడలు స్వప్ప పోలీసులను ఆశ్రయించింది. రఘునాథ పాలెంకి చెందిన పందుల సాయి ఖమ్మం నగరంలో నిజాంపేటకు చెందిన కొమ్మినబోయిన స్వప్న 2021 డిసెంబరులో ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే బాబు పుట్టిన నెల రోజులకే 2023 లో సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ క్రమంలో 42 వ డివిజన్ కార్పోరేటర్ భర్త శేషగిరితో కలిసి అత్త నాగమణి తన కోడలి వద్ద నుంచి బాబును పెంచుకుంటానని తీసుకెళ్లింది. 45 రోజులకే దత్తత పేరుతో బాబును అమ్మకానికి పెట్టింది. అయితే బాబు కోసం స్వప్ప ఎంతా గానో తపించింది. తన బాబును తనకు ఇవ్వమంటూ కార్పొరేటర్ భర్త చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని స్వప్న ఆవేదన వ్యక్తం చేసింది. బాబును ఇవ్వమంటూ బెదరింపులకు పాల్పడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. 'నా కుమారుడిని నాకు ఇప్పించండి' అంటూ సీసీఎస్ పోలీసులను స్వప్న ఆశ్రయించింది. కేసు నమోదు చేసి సీపీఎస్ పోలీసులు ముమ్మరంగా దర్యాప్తును ప్రారంభించారు.

## గురుకుల హాస్టళ్ల సమస్యలపై
# దృష్టి

అధికారులు తరచూ సందర్శించాల్సిందే

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**సిద్దిపేట,ఆగస్ట్14(నినాదం):**

రాష్ట్రంలో గురుకుల హాస్టల్లలో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లాలో హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ప్రతి జిల్లా కలెక్టరు, శాసనసభ్యులు, విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతోందని.. త్వరలోనే విద్యార్థులకు శుభవార్త చెప్తామని తెలిపారు.

### విద్యారంగ సమస్యలకు 5,000 కోట్లు

విద్యారంగ సమస్యలకు 5,000 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. అసౌకర్యాలతో ఉన్న అన్ని విద్యాసంస్థలకు స్థలాల కేటాయింపు జరిపి పక్కా భవనల నిర్మాణం చేపడతామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 42 రైతు వేదికల ద్వారా యువ రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా... యువరైతులకు వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం తరపున అవసరమైన రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## పెట్టుబడుల పర్యటన
# విజయవంతం

- **విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల ఒప్పందాలు**
- **ఒప్పందంలో భాగంగానే కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు**
- **కోకాపేటలో క్యాంపస్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన**

**హైదరాబాద్, నినాదం:**

పెట్టుబడుల ఆకర్షణే మా ప్రధాన ఎజెండాగా విదేశీ పర్యటన విజయవంతంగా సాగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. మేం కొత్త సిటీని నిర్మించాలని భావిస్తున్నాం.. ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కాగ్నిజెంట్ కూడా ఫ్యూచర్ సిటీలో సంస్థను నెలకొల్పాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పని విధానం మారలేదు.. నా పోటీ ఏపీ, తమిళనాడుతో కాదు.. నా పోటీ ప్రపంచంతోనే అని సిఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ ఫ్యూచర్ సిటీగా మారనుంది..అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ ముఖచిత్రంలో నిలబెడతామని చెప్పారు. బుధవారం హైదరాబాద్ లోని కోకాపేట్‌లో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు. ఆగస్టు5న న్యూజెర్సీలో కాగ్నిజెంట్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు.

# అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా

## గోశామహల్‌లో ఆక్రమణల కూల్చివేత

**హైదరాబాద్,ఆగస్ట్14(నినాదం):**

హైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాలపై బల్దియా అధికారుల కొరడా ఝులిపిస్తున్నారు. రోడ్డు, ఫుట్ పాత్ లపై నిర్మించిన అక్రమ కట్టడాలని కూల్చి వేస్తున్నారు. గోశామహల్ నియోజకవర్గం పరిధిలోని బేగం బజార్ లో ఫుట్ పాత్ పై షెడ్ నిర్మించారు. దీంతో స్థానికులకు ఈ విషయాన్ని బల్దియా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల ఫిర్యాదుతో అక్రమంగా నిర్మించిన షెడ్ ను క్రేన్ సహాయంతో తొలిగించారు బల్దియా అధికారులు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సిటీతోపాటు ఊఓఆం



పరిధిలో అక్రమనిర్మాణాలపై దృష్టి సారించారు హైడ్రా అధికారులు.. పాతబస్తీలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలను బుధవారం ఆగస్టు 14, 2024 న తొలగించారు. బండ్లగూడలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

### జాతీయ జెండా ఆవిష్కరించనున్న ప్రధాని మోడీ

### 6వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం

### ఢిల్లీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం

న్యూఢిల్లీ:

78వ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు దిల్లీలోని ఎర్రకోట ముస్తాబయ్యింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం అందింది. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ



పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది. ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్ర్య వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడిరచారు. ఇదిలా వుంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా దేశ రాజధాని దిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాల్లో తనిఖీలు తీవ్రమయ్యాయి. దీంతో దిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అడ్వైజరీ జారీచేసింది. 'స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విమానాశ్రయంలో భద్రతతో పాటు సంబంధిత తనిఖీలు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన భద్రతా తనిఖీలు పూర్తి చేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రయాణికులను కోరుతున్నాం' అని ఇండిగో పేర్కొంది. మరోవైపు ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ తనిఖీలతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు.

## మెట్రో స్టేషన్లలో
# ఫ్రీ పార్కింగ్ తొలగింపు

### ప్రకటన విడుదల చేసిన మెట్రో అధికారులు

### పెయిడ్ పార్కింగ్‌పై మండిపడ్డ వాహనదారులు

**హైదరాబాద్, నినాదం:**

మెట్రో స్టేషన్ వద్ద ఫ్రీ పార్కింగ్ సౌకర్యాన్ని హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం తొలగించింది. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. నాగోల్ మెట్రో స్టేషన్‌లో ఇప్పటి వరకు ఉచితంగా ఉన్న పార్కింగ్‌ను తొలగించి.. గంటకు ఓ రేటు చొప్పున రేటు ఫిక్స్ చేస్తూ యాజమాన్యం పెయిడ్ పార్కింగ్ బోర్డును తగిలించింది. ఇది చూసిన ప్రయాణికులు ఓ రేంజ్‌లో ఫైర్ అవుతు



న్నారు. ఇప్పటికే మెట్రో చార్జీలు తలకు మించిన పరిణమించాయని, మళ్లీ పార్కింగ్ పేరుతో కొత్తగా దోపడీ మొదలు పెట్టారంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# గవర్నర్‌ను కలిసిన మేయర్

బుధవారం సాయంత్రం రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మర్యాపూర్వకంగా కలిశారు.

– హైదరాబాద్ నినాదం న్యూస్

## క్షత్రియ భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి

**- 18న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డికి అభినందన సభ**



**ఖైరతాబాద్: ఆగస్టు 14(నినాదం న్యూస్)**

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరుతో క్షత్రియ భవనం నిర్మాణానికి నగరంలో స్థలాన్ని కేటాయించాలని క్షత్రియ సేవా సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్షత్రియ సేవా సమితి(తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) అధ్యక్షుడు పేరిచర్ల నాగరాజు మాట్లాడారు. క్షత్రియ కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. 1961లో సమితిని ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని కులాలకు ఏర్పాటు చేస్తున్నట్లు గానే క్షత్రియ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని సీఎంను కోరామని తెలిపారు. రానున్న రోజుల్లో తమ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని అన్నారు. రాజకీయంగా వెనుకబడిన తమకు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో,నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని అన్నారు. ఈ నెల 18న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డికి అభినందన సభ ఏర్పాటు చేశామని, ఈ సభలో పది వేల మందికి పైగా క్షత్రీయులు పాల్గొంటారని తెలిపారు. ఏపీ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి పారుదల శాఖ మంత్రి ఎన్. బోసు రాజు, పారిశ్రామికవేత్త సీతారామరాజు, పలువురు ప్రముఖులు ఈ సభలో పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ రఘురామ రాజు, వి.వెంకటేశ్వర్ రాజు, కోశాధికారి పి.వెంకటేశ్వర్ రాజు,సమితి నాయకులు భూపతిరాజు రాజేంద్ర రాజు, జగపతి రాజు,కలిదిండి రామకృష్ణ రాజు,మూర్తిరాజు పాల్గొన్నారు.

**మహిళా మోర్చా ఆధ్వర్యంలో**

## నారీ శక్తిని పెంపొందించాలి

**- కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నారీశక్తిని పెంపొందించాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి మహిళా మోర్చా నాయకులకు సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులైన నాగమణికి డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయినాథ్ నేత, కార్పొరేటర్ రావుల శేషగిరి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లోని మహిళా మోర్చా ప్రతిష్టంగా చేసి నారీ శక్తిని నియోజకవర్గంలో చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, పర్శ వేణు, పత్తి సతీష్, పులి బలరాం, రాష్ట్ర మాజీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, సీనియర్ బిజెపి నాయకులు కృష్ణవేణి, అరుణ పాల్గొన్నారు.

## ఎర్రకుంట చెరువును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని ఎర్రకుంట చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ బుధవారం పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్ప్రింగ్ వాలి కాలనీలో పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కూన శ్రీశైలం గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారించాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పార్టీ శ్రేణులకు సూచించారు.



# ఘనంగా హర్ ఘర్ తిరంగా



**మహేశ్వరం, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**

కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవిరాథోడ్‌ల ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు విద్యార్థులతో కలిసి జాతీయ జెండలా ప్రదర్శనాలత్తో ర్యాలీగా ఆమనగల్లు పుర విధులో తిరిగి వందేమాతరం, స్వాతంత్ర సమరయోధుల పేర్లను, నినాదలు చేస్తూ ర్యాలీగా పర్యటించి గాంధీ చౌరస్తాకు చేరుకొని గాంధీ విగ్రహానికి పూల మాలల వేశారు. ఈ సందర్భంగ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంతో దేశంలో ఐక్యత పెరుగుతుందని, 130కోట్ల మందకి దేశం విశిష్టత గొప్పధనం తెలుస్తుందని తెలిపారు. భారత దేశం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేసారని వారిని నిరంతం స్మరిస్తూ ఉండాలి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, స్థానిక ఎస్ఐ వెంకటేష్, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ గోరంటి నరసింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవై ఎం కో కన్వీనర్ రవిరాథోడ్, బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్ సింగ్, కౌన్సిలర్ సుందూరి శేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు నాగిళ్ళ బిచ్చయ్య, బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, నాయకులు కటికల శ్రీశైలం యాదవ్, మున్సిపాలిటీ మండల అధ్యక్షులు నాగిళ్ళ సందీప్, ఆమనగల్లు మండల అధ్యక్షులు వరికిప్పల శ్రీనివాస్, కల్వకుర్తి నియోజ కవర్గం బీజేపీ పార్టీ సొసషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, చెక్కల సాయి బీజేపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతను కాపాడడం అందరి కర్తవ్యం

**- బీజేవైఎం జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 నినాదం న్యూస్:**

స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రతను కాపాడుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ఐక్యతను చాటిచెప్పాలని, వికారాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ జెండాలతో ద్విచక్ర వాహనాలపై బీజేవైఎం జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి,బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా**

# లోక్ జనశక్తి



**ఎల్‌జెపి రాష్ట్ర అధ్యక్షులు కొమ్మినేని వికాస్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం న్యూస్) :**

తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా లోక్ జనశక్తి పార్టీని నిర్మించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మినేని వికాస్ అన్నారు. ఖైరతాబాద్ ఆనంద్ నగర్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన నినాదంతో మాట్లాడారు. స్వార్థపూరితం, డబ్బు సంపాదన, వ్యాపార దృక్పథమే ప్రాధాన్యతగా నేడు రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. తద్వారా అవినీతి పెచ్చరెల్లి రాజకీయంగా, ఆర్థికంగా పేద బడుగు వర్గాలు తీవ్రమైన అణచివేతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో పేదలు పేదలుగాను ధనవంతులు మరింత సంపన్నులుగా ఎదుగుతున్నారని అన్నారు. సామాజిక అసమానతలూ కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితిలో పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అణగారిన అణచివేయబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే లక్ష్యంతో పనిచేస్తున్న తమ లోక్ జనశక్తి పార్టీని తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా నిర్మించేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. దళిత నేతగా రాజకీయాల్లో అడుగుపెట్టిన రామ్ విలాస్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ ద్వారా అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాల కోసం కృషి చేశారని కొనియాడారు. తదనంతరం ఆ పార్టీకి జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సరికొత్త పంథాను అనుసరిస్తున్నారన్నారు. అందులో భాగంగానే కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా యువకులు, మహిళలను రాజకీయ భాగస్వాములు చేయాలని అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. సమాజ హితం కోసం దృఢ సంకల్పంతో పనిచేస్తున్న చిరాగ్ పాశ్వాన్ అందరికీ సమతుల్యత అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ప్రజా సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు కచ్చితంగా ఆదరిస్తారని గతంలో అనేక రాష్ట్రాలు దీనిని స్పష్టం చేశాయన్నారు. డబ్బున్న వారికే టికెట్ ఇవ్వడం అనేది సమాజానికి నష్టమని పేర్కొన్నారు. తను రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నుండి సంవత్సర కాలంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో జిల్లా నాయకత్వాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల కోసం రూట్ మ్యాప్ తయారు చేస్తున్నామన్నారు. ఇందుకుగాను నేడు జరగనున్న రాష్ట్ర కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. తమ పార్టీ 150 మండలాలలో వివిధ స్థాయిలో పోటీ చేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ లకు ప్రాధాన్యతనిస్తూ జనరల్ స్థానాల్లో కూడా వారిని పోటీకి నిలుపనున్నట్లు తెలిపారు. అవకాశాలు రాకుండా ఉండి సమాజంపై చైతన్యము కలిగి, సేవా దృక్పథంతో ఉన్న ఔత్సాహిక యువకులకు స్థానిక ఎన్నికల్లో ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నీతి నిజాయితీ పట్టుదల పెంపుదలకు వాటిలో సంస్కరణలకు రాజకీయ పార్టీలు నాయకులు ఎప్పటికప్పుడు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. 78 సంవత్సరాల స్వాతంత్ర్యంలో కూడా ఆర్థిక సామాజిక పారిశ్రామిక ప్రగతి కొంత జరిగినా, సమాజం పట్ల అవగాహన కష్ట నష్టాలు అన్ని వర్గాలకు జరుగుతున్న అన్యాయంపై యువతలో అవగాహన సన్నగిల్లిందన్నారు. దేశం సమగ్ర అభివృద్ధి చెందాలి అంటే యువత కూడా అన్ని అంశాల పట్ల సమగ్రమైన చైతన్యం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బింగి రాములు, కార్యదర్శి మోహన్ రావు, మురళీధర్, మహిళా నాయకులు దుర్గకుమారి, రెడ్డిమల్ల పార్వతి, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 25న మహనీయుల జాతర

**- విజయవంతం చేయండి : ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్**



**కాప్రా ఆగస్టు 14: నినాదం న్యూస్**

బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 25న రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, సామాజిక న్యాయ జేఏసీ నాయకులు తాడూరి గగన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు కాప్రా మున్సిపల్ పరిధి జమ్మిగడ్డలో మహనీయుల జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 25న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే కార్యక్రమంలో ఆట–పాట–మాట బహుజన సాంస్కృతిక ఉద్యమం జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ కోరారు. ముఖ్యఅతిథులుగా బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు– ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు ఉద్యమకారులు, కవులు కళాకారులు రచయితలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో కుంపటి కృష్ణ ప్రసాద్ బాబు, జగన్మోహన్ రావ్, కర్రె మల్లేశం, బెంగుళూరు ప్రసాద్, ఎస్ఎ రహీం,మరోజు రమేష్ చారి, నర్సింహా చారి, శ్రీనివాస్, దయానంద్, కొండల్ , సుదీర్, సందీప్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నారాయణమ్మ మృతి తీరని లోటు

**- ఐఎన్టీయూ, ఐపీఓడబ్ల్యూ**



**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 14: నినాదం న్యూస్**

కామ్రేడ్ నారాయణమ్మ మృతి విప్లవోద్యమానికి తీరని లోటని, ఉద్యమకారులను తల్లిలా ఆదరించిన ఆమె సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఐఎన్టీయూ(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి అన్నారు. అనారోగ్యంతో కామ్రేడ్ నారాయణమ్మ బుధవారం మరణించిందని తెలియడంతో జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నారాయణమ్మచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ షావలి మాట్లాడుతూ ఉద్యమంలో అటుపోటులను ఎదుర్కొని పలువురికి ఆదర్శంగా నారాయణమ్మ నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సునిత, చిట్టెమ్మ, నరేందర్, శ్రీధర్, సురేందర్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నుండి యువతను కాపాడుకుందాం : సిఐ

**- గంజాయి, డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సులు**

**- డ్రగ్స్ గంజాయి నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ చేసిన సీఐ, గ్రేటర్ హైదరాబాద్ పివైఎల్**



**మహేశ్వరం ఆగస్టు 14 (నినాదం న్యూస్)**

డ్రగ్స్ నుండి యువతను కాపాడుకుందామని ముషారాబాద్ సిఐ రాంబాబు అన్నారు. బుధవారం నాడు గ్రేటర్ హైద్రాబాద్‌లో డ్రగ్స్, గంజాయి, కొకైయిన్, తదితర మత్తు పానీయాలను చెక్ పెట్టి, యువతను కాపాడాలని ముషారాబాద్ సిఐ రాంబాబుకి ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ముద్రించిన అవగాహన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరణ చేశారు. ముషీరాబాద్ పి.ఎస్ పరిధిలోని నిర్మానుష్య ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని, కొన్ని వీధులలో గంజాయి, డ్రగ్స్ ను విచ్చలవిడిగా యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని తెలిపారు. దీనితో యువత బంగారు భవిష్యత్ అందకారం చేసుకుంటున్నారని అన్నారు. ఈ ఏరియాలో ప్రత్యేక దృష్టి సారించి, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ.. నగరంలో గంజాయి తీసుకుంటున్న యువత సంఖ్య పెరిగిందని, వీటి నిర్మూలనకు ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. గంజాయి సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేశామని చెప్పారు. అందరం కలిసి డ్రగ్స్, గంజాయి తదితర మత్తుపానియాలని నిర్మూలన చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి .వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ ప్రదీప్, గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రవికుమార్, బి.ఎస్ కృష్ణ, ముషీరాబాద్ అధ్యక్షులు కిరణ్, నాయకులు రాజు, దేవరాజ్, మనోహర్, రాము పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మెదక్ ప్రతినిధి ఆగస్టు 14 (నినాదం న్యూస్ )**

మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుదవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితో కలసి పరిశీలించారు. మైదానాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. శకటాలు తిరిగే ప్రదేశమును ఏర్పాటు చేసే స్థలాలను చూశారు. వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విష జ్వరాలు చిమ్ముతున్న.. మురుగునీరు కనిపిస్తలేదా?

**కాప్రా ఆగష్టు 14, నినాదం న్యూస్,**

ప్రజలకు విష జ్వరాలు చిమ్ముతున్న కాప్రా డివిజన్ సాయిరాంకాలనీలో 40 ఫిట్ రోడ్డుపై మురుగు ఏరులై పారుతుంటే అధికారులకు కనిపిస్తలేదా? అని ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు. సాయిరాం కాలనీలో రోడ్డు దాటాలంటే మురుగునీటిలోనే నడవాల్సిందే. జీహెచ్ఎంసీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



# డాక్టర్లు సమన్వయంతో పని చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగులకు పరీక్ష జరగాలి
- రోగులకు టెస్టులు త్వరగా చేసి, టెస్టుల ఫలితాన్ని త్వరగా అందించాలి
- రోగులకు సీజనల్ వ్యాధుల టెస్టులు త్వరగా చేయడం ద్వారా వ్యాధులను ముందే గుర్తించవచ్చు
- సరిపడ మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి
- రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలి
- బ్లడ్ బ్యాంకులో సేవలు కొనసాగుతున్నాయా
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు నుంచి జిల్లా ఆస్పత్రిలో ఉన్న వైద్యుల వరకు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ ప్రతినిధి ఆగస్టు 14 (నినాదం న్యూస్ )**

స్థానిక మెదక్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులతో మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు? ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్‌లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ? ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు. అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి, హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రోగుల సమాచారం హాస్పిటల్లో ఉండాలన్నారు. గ్రామం నుంచి వచ్చిన వ్యక్తికి త్వరగా పరీక్షలు చేయడం ద్వారా, పరీక్షల ఫలితాలను త్వరగా అందించడం ద్వారా ఆ గ్రామంలో మరొక వ్యక్తికి ఆ వ్యాధి రాకుండా చర్యలు తీసుకొని వెంటనే అవగాహన కార్యక్రమం తోపాటు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలన్నారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆస్పత్రిలో ల్యాబ్లు 24 గంటలు పని చేయాలన్నారు. త్వరగా రోగులకు ఫలితాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ శ్రీరామ్, ఆస్పత్రి సూపరిండెంట్ శివదయాళ్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పనిచేసే చోటే గుర్తింపు ఉంటుంది

**- డాక్టర్ రేవంత్, సంఘమిత్ర**

**- బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు వీడ్కోలు సభ**

**ఆళ్లపల్లి, ఆగస్టు 14 నినాదం న్యూస్**

విధినిర్వహణలో భాగంగా బదిలీల ప్రక్రియ అనేది సర్వసాధారణం అని ఉద్యోగస్తులు పని చేసిన చోటనే వారికి మంచి గుర్తింపు ఉంటుందని, డాక్టర్ రేవంత్,సంఘమిత్ర,కార్తిక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో బదిలీపై వెళ్తున్న సన్మాన గ్రహీతలు మచ్చా లక్ష్మి, విజయ, పాయం సమ్మక్క, సుదర్శన దేవి, తేజావత్ రమేష్ బాబు, ఐదుగురు ఉద్యోగస్తులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో సుదీర్ఘకాలంలో గత 13 సంవత్సరాలుగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ మండల పరిధిలో వివిధ గ్రామాల ప్రజలకు కరోనా కష్టకాలంలో విశేష సేవలందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొని ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లడం బాధాకరమని వారన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి మండలంలో అత్యవసర సేవలు అందించేందుకు 24 గంటలు పనిచేశారని అందుకే మండల ప్రజలకు ఒక ప్రభుత్వ ఉద్యోగికి కాకుండా కుటుంబ సభ్యురాలుగా మాతోపాటు ఉన్నారని పిహెచ్సి వారితోటి సిబ్బంది భావించారు. ఏ ప్రాంతంలో పనిచేసిన అంకితభావంతో పనిచేస్తారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. తదనంతరం బదిలీపై వెళ్తున్న ఉద్యోగ సిబ్బందికి మీడియా మిత్రులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సంగీత, సునిత, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెచ్వి సులోచన, ల్యాబ్ టెక్నీషన్ పార్వతి, మొబైల్ టీం సరిత, ఏఎన్ఎం సుగుణ, రమణ, సావిత్రి, ఎఫ్ఎన్ఓ యాకుబీ, హెల్త్ అసిస్టెంట్లు నరేష్, శ్రీధర్ బాబు, మలేరియా టెక్నీషన్ సత్యం, మాలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**ఆళ్లపల్లి ఆగస్టు 14 నినాదం న్యూస్**



ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లుకు పెను ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు బుధవారం విధులు ముగించుకుని సాయంత్రం సమయంలో ఇంటికి వెళ్తున్న క్రమంలో శాంతి విద్యానికేతన్ పాఠశాల సమీపంలో మూలమలుపు వద్ద 4:30 గంటలకు మర్కోడు వచ్చే కొత్తగూడెం ఆర్టిసి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా టు వీలర్ బైక్‌ను గమనించకుండా స్పీడ్ గా రావడంతో బస్సు సైడ్ ఇవ్వకపోవడంతో బైక్ స్కిడ్ అయి రహదారి పక్కన గుంత ఉండడంతో అక్కడే పడిపోయారు. స్వల్ప గాయాలతో బయటపడగా, శరీరం లోపల గాయాలు తగలడంతో చెయ్యి ,కాలు వాపు రావడంతో స్థానికులు గమనించి పిహెచ్సి కేంద్రం కు తీసుకొచ్చి ప్రధమ చికిత్స అందించారు.

## 'హర్ ఘర్ పే తిరంగా'లో ఎంపీ ఈటెల



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**

కేంద్ర, రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు హర్ ఘర్ పే తిరంగ జెండా కార్యక్రమాన్ని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ ,జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్, 125 గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతలో దేశభక్తిని నింపే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భగీరథ జూనియర్ కళాశాల యాజమాన్యం నల్ల జయ శంకర్ గౌడ్, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత,పులి బలరాం, పత్తి సతీష్, రాష్ట్ర బీజేపీ నాయకులు దయాకర్, రాష్ట్ర మైనారిటీ మోషే ఉపాధ్యక్షులు భరత్ రెడ్డి, నియోజకవర్గ జిల్లా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బచ్పన్ ప్లే స్కూల్‌లో స్వాతంత్ర్య సమరయోధుల ఫాన్సీ దుస్తుల పోటీలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**

చింతల్ డివిజన్‌లోని బచ్పన్ ప్లే స్కూల్‌లో బుధవారం నాడు పాఠశాల చైర్మన్ టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకుని ప్రీ ప్రైమరీ చిన్నారులకు ఫాన్సీ దుస్తుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో చిన్నారులు అల్లూరి సీతారామరాజు, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి మహానేతల వేషధారణలో విచ్చేసి , స్వాతంత్ర్య సమర యోధుల ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రదర్శన చేశారు. ఈ పోటీలలో చిన్నారులు ప్రత్యేక వేషధారణలో పోటీ పడి ఫాన్సీ దుస్తుల పోటీలో పాల్గొని చూపరులను అమితంగా ఆకట్టుకున్నారు చిన్నారుల వేషధారణ ప్రదర్శన పట్ల తల్లిదండ్రుల పాత్ర ఎంతో అభినందనీయ మని కోటిరెడ్డి తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- విద్యార్థుల సూచించిన యాంటి నార్కోటిక్ బ్యూరో ఎస్పి సాయి చైతన్య**





**చేవెళ్ల ఆగస్టు 14 (నినాదం న్యూస్):**

యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను సర్వనాశనం చేసుకోవద్దని, యాంటి నార్కోటిక్ బ్యూరో ఎస్పి సాయి చైతన్య పేర్కొన్నారు. తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో చెప్పట్టిన మాదక ద్రవ్యల నియంత్రణలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా యాంటి నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి వాటి నుండి సమాజంలో జరిగే అనర్థాల గురించి వివరించారు. యాంటి నార్గోటిక్ బ్యూరో డ్రగ్స్ నివారణకై తీసుకుంటున్న వివిధ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. రాష్ట్రంలో డ్రగ్స్‌కు తావు లేకుండా చేయడమే లక్ష్యం అన్నారు. చేవెళ్ల గ్రామీణ ప్రాంతం కావడంతో ఆసుపత్రికి గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తారు కనుక విద్యార్థులు వారికి డ్రగ్స్ వాడకంపై కలిగే నష్టాలను వివరించడానికి అవకాశం ఉంటుంది గనుక ఇక్కడ ప్రోగ్రాం ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు డ్రగ్స్ వారియర్ గా ఉండాలని కోరారు. ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నారు అని తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిన్ సత్యనారాయణ, సూపరిడెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ జోయా రాణి, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఎంబిబిఎస్ అధ్యాపకులు, ఎండి విద్యార్థుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ రైస్‌మిల్ వేలం



**కొల్చారం ఆగస్టు 14 (నినాదం న్యూస్ )**

మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును కొల్చారం తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నాడు జరిగిన వేలం పాటలో సంగారెడ్డి జిల్లా పెద్దపుర్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి దక్కించుకున్నారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్ గుప్తా సివిల్ సప్లై డిపార్ట్మెంట్‌కు చెల్లించాల్సిన బకాయి కింద శ్రీధర్ గుప్తకు చెందిన వ్యవసాయ భూములు, నూతనంగా నిర్మిస్తున్న రైస్ మిల్లు ఆర్ఆర్ ఆక్ట్ ప్రకారం సీజ్ చేశారు. కొల్చారం మండల తహసిల్దార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై డిఎం హరికృష్ణ సమక్షంలో బుధవారం వేలంపాట నిర్వహించగా సుమారు 5 ఎకరాల భూమితో పాటు శ్రీ సీత రామాంజనేయ రైస్ మిల్లును సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి 10,51,1116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్ మియా, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.



## నేడే కాంగ్రెస్ వైరా మహాసభ

**బహిరంగ సభకు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయండి**

**మండల మహిళా అధ్యక్షురాలు ఛాయాదేవి వెంకటేశ్వర్లు**

**కారేపల్లి , ఆగస్టు 14 (నినాదం న్యూస్):**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గంలో జరుగుతున్న తొలి బహిరంగ సభకు కారేపల్లి మండలం నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని మండల మహిళా అధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల మహిళా అధ్యక్షురాలు ఛాయాదేవి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు రాందాస్ నాయక్ నేతృత్వంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కారేపల్లి మండల ప్రతి కాంగ్రెస్ నాయకుడు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. కాగా నేడు వైరాలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు కారేపల్లి మండలం నుంచి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కోరారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల ఆగస్టు 14 (నినాదం న్యూస్):**

ఇటీవల విదేశీ పర్యటన చేసిన రాష్ట్రానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు మాల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్ గౌడ్, ఎంపీ మల్లు రవి, సలహాదారులు వేణు గోపాల్ ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మేయర్ దంపతులకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు గురువారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని పలువురు ఆహ్వాన పత్రికలు అందజేశారు. అందులో భాగంగా సాయి నగర్ కాలనీ, బాచుపల్లి డబుల్ బెడ్రూం ఫ్లాట్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారి ఆద్వర్యంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకం గా కలిసి వారి ఆద్వర్యంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 కాలనీ నాయకులు,సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**

**చేవెళ్ల ఆగస్టు 14 ( నినాదం న్యూస్):**

హాస్టల్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ సందర్శించారు. అనంతరం ఎస్సీ హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎస్సీ హాస్టల్ అధ్యక్షుడిగా సాయి తేజ, కార్యదర్శి చెన్న య్య, ఉపాధ్యక్షుడు గణేష్, సహాయ కార్యదర్శి కిరణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి గణేష్, తబ్రేష్, రహమత్ ఖాన్, ప్రశాంత్, కార్తీక్, శంకర్, లోకేష్, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ భావాన్ని చాటేలా సుల్తానాబాద్‌లో తిరంగా ర్యాలీ

- మంత్రి తోట లావణ్‌కుమార్
- నగర ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ



**సుల్తానాబాద్, ఆగస్ట్ 14 (నినాదం న్యూస్):**
ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించడమే లక్ష్యమని తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్ స్పష్టం చేశారు.గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబా ద్ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీరం గా ర్యాలీ ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్ హాజరై, ప్రారంభించారు.విద్యార్థులు జాతీయ జెండాలు పట్టుకొని,డీజే పాటలతో భారత్ మాతాకీ జై అ నే నినాదంతో పుర వీధుల్లో తిరుగుతూ తీరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగావారు మా ట్లాడుతూ ప్రజల్లో జాతీయ భావం పెంపొందిం చడమే లక్ష్యమని అందులో భాగంగానే తిరంగా ర్యాలీ నిర్వహించామని అన్నారు.ప్రతి ఒక్కరు అమరవీరులైన మహనీయుల ఆశయాలను స్మ రించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో విభాగ కన్వీనర్ అజయ్,జిల్లా కన్వీనర్ బం డి రాజశేఖర్ సోషల్ మీడియా కో కన్వీనర్, శ్రీప తి సాయి తేజ,కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీన ర్ రాసురి ప్రవీణ్,జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రి షి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్,నాయకు లు సందీప్,అభి,రాకేష్ వినయ్,సిద్దార్థ నితిన్ అన్వేష్,పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్ట్స్, డ్రమ్స్ పంపిణీ



**మంథని ఆగస్టు 14 (నినాదం న్యూస్):**
మంథని మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్, డ్రమ్స్ పంపిణీ చేశారు.బుదవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలమాసు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి - సురేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఈ పాఠశాలకు, గ్రామానికి, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. సుమారు 60 మంది విద్యార్థులకు స్కూల్ పేరుతో ప్రింట్ అయిన టీ షర్ట్ లు కన్నాల్లకు చెందిన కావటి భూమయ్య కూతురు బోయిని స్వరూప-సమ్మయ్య (సింగపూర్) వితరణ చేశారు. అలాగే పెంద్రు సుమంత్ రెడ్డి, గుడిసె కేవల్, ఉడుత శ్రీనివాస్, బుదారపు సతీష్ డ్రమ్స్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో కావటి సందీప్, దొమ్మటి రవి పి ఈ టి, జడ్.పి.హెచ్.ఎస్ ఎక్లాస్పూర్, పొయిల రాజయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఏపీ రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్ లతో పాటు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష



**సుల్తానాబాద్, ఆగస్ట్ 14 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నమస్తే తెలం గాణ సీనియర్ పాత్రికేయుడు బైరగోని రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ యువ నాయకుడు బైరగోని ప్ర భాకర్ గౌడ్ తండ్రి బక్కయ్య గుండె పోటుతో ఆ దివారం మరణించాడు.ఈ విషయాన్ని తెలుసు కున్న పెద్దపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ యువ నాయకురాలు దాసరి ఉష బుధవారం వారి కు టుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ టౌన్ బి ఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎండి వాహిద్, తోట వెంకటేష్ పటే ల్,అముదల అరు ణ,బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నా రు.

## సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన



**సుల్తానాబాద్, ఆగస్ట్ 14 (నినాదం న్యూస్):**
సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ దార వేణి స్వప్న ఆ ధ్వర్యంలో బుధవారం మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు సుల్తానా బాద్ మండల కేంద్రంలోని ఏస్ హెచ్ జి మండల సమాఖ్య కార్యాలయం యందు మహిళలతో సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దారవేణి స్వ ప్న మాట్లాడుతూ జెండర్ ఈక్వాలిటీ,సైబర్ క్రైమ్,గృహహింస వరకట్న వేధింపులు,పనిచేసే చోట వేధింపుల గురించి వివరించారు.అలాగే సఖి సెంటర్ అందించే ఐదు రకాల సేవలను గు రించి, హెల్ప్ లైన్ నెంబర్ల 100,181,1098,11 2,1930,14567 వివరించారు.అలాగే సఖి కేంద్రం యొక్క లీగల్ కౌన్సిలర్ సుమతీ మహిళా హక్కులపైన చట్టాలపైన అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్,వివోలు ,సి ఎ లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

- జడ్పీహెచ్ఎస్ ప్రహరీ గోడ మరమ్మత్తులకు ప్రతిపాదనలు రూపొందించాలి
- ముత్తారంలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన మిల్క్ పార్లర్ ప్రారంభం
- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని ఆగస్టు 14 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసి విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహరీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలోని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ ప్రారంభించారు. స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్ ,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మీ, ఎడిఎం డి .పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణ వెంటనే పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**మంథని ఆగస్టు14 (నినాదం న్యూస్):**
వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మంథని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో జాతీయ రహదారి కోసం చేపట్టాల్సిన భూసేకరణ, పెండింగ్ ధరణి సమస్యలు , వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ తో కలిసి రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులు కలెక్టర్ వద్దకు ఆర్బిట్రేషన్ వచ్చే విధంగా చూడాలని, భూ సేకరణ పూర్తిచేసిన భూమిని వెంటనే జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు.మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా అదనపు కలెక్టర్, ఆర్డీఓ మొక్కలు నాటారు.ఈ సమావేశంలో మంథని మండల తహసిల్దార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ

- పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి




**మంథని ఆగస్టు 14( నినాదం న్యూస్):**
మంథని పట్టణంలో సుమారు వేయి మంది విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ నగర్ వరకు 150 మీటర్ల జాతీయ పతాకంతో కాకతీయ పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. జై జవాన్ జై కిసాన్ అంటూ విద్యార్థులు నినాదించారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ..దేశ సమగ్రతను, జాతీయ వాదాన్ని, ఐక్యతను ప్రధాని మంత్రి మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులు మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ వారి విగ్రహాలను శుద్ధి చేస్తూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను జాతీయ భావం పెంపొందించుకోవాలని , పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు నిలయంగా మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని కాశ్మీర్ లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో కూడా మోడీ పాలనలో స్వేచ్ఛగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమలను నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు , బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడిని కాంగ్రెస్ పార్టీ ఖండించకపోవడం వారి ఓటు బ్యాంకు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**సుల్తానాబాద్, ఆగస్ట్ 14 (నినాదం న్యూస్):**
గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సు ల్తానాబాద్ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. గం జాయి తొ హీరో హెచ్ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహ నంపై ప్రయాణిస్తున్న ఒకరిని అదుపులోకి తీసు కొని కేసు నమోదు చేసినట్లు సుల్తానాబాద్ ఎ స్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.గురువారం సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద ఎస్సై శ్రావణ్ కుమార్, ఏ ఎస్ ఐ తిరుపతి పోలీ స్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహిం చారు.ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఎరుకల గూడెం(లింగాపూర్)నుండి గోదావరిఖని వైపు హీరో హెచ్ఎఫ్ డీలక్స్ పై వ స్తున్న ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించ డంతో ఆపి ద్విచక్ర వాహనంపై బ్యాగును పరిశీ లించగా సుమారు నాలుగు కిలోల గంజాయి ల భించింది. అనంతరం నిందితుని విచారించగా చాలిచాలని జీతంతో డ్రైవర్ గా పని చేస్తున్నా నని,తన బావ అయినా రాజారామ్ సంప్రదించ గా బావ చెప్పిన పని చేస్తే 10వేలు రూపాయలు ఇస్తున్నాడు అని,అందులో భాగంగానే హుజు రాబాద్ బస్టాండ్ వద్ద మంగళవారం బ్యాగు తీ సుకుని,బుధవారం గోదావరిఖని లో మా బావ చెప్పిన వ్యక్తికి విక్రయించడానికి తీసుకొచ్చినట్టు తెలిపారు.

అతని వద్ద హీరో హెచ్ఎఫ్ డీలక్స్ టీఎస్ 22 2836 ద్విచక్ర వాహనంతోపాటు బ్యా గు,సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి తహసి ల్దార్ సిబ్బంది ఆధ్వర్యంలో పంచనామ నిర్వ హించారు.ఈ తనిఖీల్లో ఎస్ఐ శ్రావణ్ కుమార్ తో పాటు ఏఎస్ఐ తిరుపతి,కానిస్టేబుళ్లు తిరుప తి,గణేష్,రమేష్ యాదవ్ పాల్గొన్నారు .

## జాతీయస్థాయి కరాటేలో మంథని విద్యార్థుల ఎంపిక



**మంథని ఆగస్టు 14 (నినాదం న్యూస్):**
జాతీయస్థాయి కరాటే పోటీలో మంథని షిటోరియు కరాటే విద్యార్థులు ఎంపికైనారు. ఈ పోటీలలో శిక్షకులు కాయ్ రిఫ్రి కమిషన్ కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ విద్యార్థులు హర్యానాలోని పంచకుల ఒలంపిక్ భవన్లో ఈనెల 16 నుండి 19 తేదీలలో జరగబోయే జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులను జపాన్ సిటీ కరాటే అకాడమీ జాతీయ ఉపాధ్యక్షులు పాలకుర్తి పాపయ్య రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య ప్రధాన కార్యదర్శి బి నరేందర్, కోశాధికారి సాయికుమార్ ,ఇన్స్ట్రక్టర్స్ నాగల్లీ రాకేష్, శివాని లు అభినందించారు.

## బంగ్లాదేశ్ హిందువుల పై అకృత్యలను ప్రతిపక్షాలు ఎందుకు ఖండించడం లేదు : ఎంపీ నగేష్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(నినాదం న్యూస్)** బంగ్లాదేశ్ లో ప్రస్తుతం జరుగుతున్న హింసకాండను ప్రతిపక్షాలు ఎందుకు ఖండించడం లేదని,వెంటనే హింసకాండపై తమ వైఖరి వెల్లడించాలని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ డిమాండ్ చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని పార్టీ రాష్ట్ర నాయకుడు సతీష్ బాబు నివాసంలో మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని ఆ బాంగ్లాదేశ్ లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై దాడులు జరగడం దారుణం అన్నారు. దేశంలోని అంతర్గత కుర్చీల కొట్లాటలో హిందువులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న ప్రతిపక్షాలు కనీసం నోరు మెదపడం లేదని ఆరోపించారు. దేశంలోని ప్రజల్లో జాతీయత భావం పెంపొందించే ఉద్దేశంతో ఈ నెల 11 నుండి ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా నిర్వహించామన్నారు. విభజన సమయంలో జరిగిన అనేక ఆకృత్యాలను తెలిపే ఉద్దేశంతో ఆగస్టు 14వ తేదీన దేశ విభజన గాయాల స్మారక దినోత్సవంగా నిర్వహించినున్నట్లు తెలిపారు. దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూనే అక్కడున్న హిందువులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ గౌడ్, కృపాల్, సంతోష్, రాజు, మధుకర్ కోటేశ్వర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే బకాయిలు చెల్లించాలి

**కాగజ్ నగర్ ఆగస్టు 14 (నినాదం న్యూస్)**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట గత 21 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సంఘీభావంగా బుధవారం దీక్షాశిబిరాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సందర్శించారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రూ.4 కోట్ల ఎస్ ఐ పి పిఎఫ్ బకాయిలు పేరుకుపోయాయని వెంటనే ఈ బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు .ఎమ్మెల్యే సిడిఎంఏ శ్రీ వి.పి గౌతమ్ ఐ.ఏ.ఎస్ తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించడం జరిగింది.వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో కార్మికులకు సంఘీభావంగా తాము కూడా నిరాహార దీక్ష లో కూర్చుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు చిప్పిడి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్, వెంకన్న, బిజేవైఎం మేడి కార్తీక్, ముత్తు అశోక్, శివ, జాడి దీపక్, చిప్పకుర్తి శ్రీనివాస్, కొండ తిరుపతి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

- ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదాడలో తిరంగా ర్యాలీ

-ఫౌండేషన్ చైర్ పర్సన్ బండారు కవిత అమరేందర్ రెడ్డి




**కోదాడ,ఆగస్టు 14(నినాదం న్యూస్):**
ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని సర్వేజనా ఫౌండేషన్ చైర్ పర్సన్ బండారు కవితా అమరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో కళాశాల విద్యార్థులతో కలిసి సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ర్యాలీని ప్రారంభించారు.విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను చేత పట్టుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు.ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ సెంటర్ రంగా థియేటర్ వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశం నాది అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలనే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రావు, జనార్ధన్, ఎంఎల్ఎన్. రెడ్డి, రాధిక, అచ్యుత్ రావు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**చౌటుప్పల్ ఆగష్టు 14( నినాదం న్యూస్):**
చౌటుప్పల్ మండల పరిధిలో జయశ్రీ ఫంక్షన్ హాల్లో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ఆధ్వర్యంలో కర్నాటి స్వప్న అనిల్ గార్ల కుమారుడు ఐషాన్ రాజా గార్ల సహాయార్థంతో( గౌరీ ఫౌండేషన్ హైదరాబాద్) చౌటుప్పల్ చుట్టూరా ఉన్న 50 మంది కండరాల క్షీణత వెన్నుముక తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగ బాధితులకు చౌటుప్పల్ ఏసీపి పి. మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఒక్కొక్కరికి 2000 రూపాయల విలువైన నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ బాధితుల సమస్యలు వివరించారు.ఏసిపి మాట్లాడుతూ ధైర్యం కోల్పోవద్దు సంకల్పంతో ముందుకు వెళ్లాలి ఎవరైనా వివక్షత చూపిన మీకున్న సమస్యలు తెలియపరిస్తే తగిన చర్యలు తీసుకుంటానని అలాగే వచ్చే నెలలో నా వంతు సహాయంగా సరుకులు ఇప్పిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సిలివేరు శ్రీనివాస్ వీరయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోనున్న శ్రీనివాస్

**చౌటుప్పల్ ఆగష్టు 14(నినాదం న్యూస్):**
చౌటుప్పల్ లో ట్రాఫిక్ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ 2022 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం అందించే ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైనాడు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నేడు గోల్కొండ పోర్ట్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్ అందుకోనున్నారు. శ్రీనివాస్ 1989 కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి హెడ్ కానిస్టేబుల్ గా భువనగిరి డివిజన్లో ఎస్బి ఏ ఎస్ ఐ విధులు నిర్వహించారు.గత సంవత్సరం ఎస్బి నుంచి బదిలీ ట్రాఫిక్ లో కొచ్చారు చౌటుప్పల్ ట్రాఫిక్ ఏఎస్ఐ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు.ఎస్ బి, ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న సమయంలో చేసిన సేవలకు గాను అనేక రివార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆయన సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరం గాను ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైనాడు. శ్రీనివాసు ఈ సందర్భంగా మాట్లాడుతూ అవార్డు ఇస్తుండడంతో సంతోషంగా ఉంది. ఉద్యోగంలో బాధ్యతగా విధులు నిర్వహించినందుకు ఇలాంటి అవార్డులు వచ్చినప్పుడు మరింత బాధ్యత పెంచుతుంది. అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు





## మహిళకు యువకులు రక్తదానం

**మల్యాల, ఆగస్ట్ 14(నినాదం న్యూస్)**
రక్తహీనతతో బాధపడుతున్న మహిళకు యువకులు రక్తదానం చేశారు. మండల కేంద్రానికి చెందిన కొండబత్తిని గంగూబాయి అనే మహిళ రక్తహీనతతో జగిత్యాలలోని ఓ ఆసుపత్రికి బుధవారం చేరగా ఆమెకు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉందని వైద్యులు తెలుపడంతో మండలం చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులును సంప్రదించారు. వెంటనే స్పందించి ముత్య ంపేటకి చెందిన బాలే శ్రీకాంత్, మునిగంటి గంగాధర్ లను ఫోన్ చేసి అడగడంతో వారు జగిత్యాల ఆసుపత్రికి వెళ్ళి రక్తదానం చేసినట్లు రామాంజనేయులు తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయండి

- కాంగ్రెస్ నాయకులు మోహన్ రావు, వినోద్ నాయక్

**కారేపల్లి, ఆగస్టు 14 (నినాదం న్యూస్):**
వైరాలో గురువారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేయాలని నాయకులు బండారు మోహన్రావు, చాందావత్ వినోద్ నాయక్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడు తూ.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే కార్యక్రమంతోపాటు, సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి వైరాకు వస్తున్నారని, కారేపల్లి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి సీఎం మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కారేపల్లి మండల పరిధిలోని తొడితలగూడెం, సూర్య తండా గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలిస్తున్నట్లు వారు తెలిపారు.. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.



# హిందువులపై దాడులను అరికట్టాలి

- దాడులకు నిరసనగా చేవెళ్లలో బంధు విజయవంతం
- ర్యాలీలో పార్టీలకు అతీతంగా పాల్గొన్న హిందువులు




**చేవెళ్ల ఆగస్టు 14( నినాదం న్యూస్)ః**
బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పలువురు నేతలు కోరారు. దాడులకు నిరసనగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. చేవెళ్ల పట్టణ కేంద్రంలో బుధవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి షాబాద్ చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించి శంకర్పల్లి చౌరస్తాలో ర్యాలీని ముగించారు. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా హిందువులు పెద్దసంఖ్యలో తరలివచ్చి గుండెల నిండా దేశభక్తి, జాతీయతా, ఐక్యత చాటి చెప్పేలా భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అంటూ నినాదాలతో చేవెళ్ల హోరెత్తింది. ఈసందర్భంగా శంకర్పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ లెక్చరర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హిందువులు హిందువుల దేవాలయాలపై మారణ కాండ అమానుషమన్నారు.హిందూ మహిళలపై అత్యాచారాల చేసి పైశాచికంగా చిత్రహింసలకు గురి చేయడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హిందువులకు అక్కడి ఆస్పత్రుల్లో వైద్యం నిరాకరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు.మనమందరం శ్రీరాముని వారసులమని హిందువులు అందరూ ఒక్క తాటిపై ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈరోజు బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగినట్టు రేపు కూడా మన దేశంలో జరుగొచ్చని గుర్తుచేశారు. కాబట్టి బంగ్లాదేశ్ లో జరుగుతున్న అగయిత్యాలకు నిరసనగా చేవెళ్ల బందుకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. చేవెళ్లలో ప్రతి దుకాణ దారులు స్వచ్ఛందంగా బందుకు సహకరించారన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ప్రాంత హిందు సంఘాలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్దళ్ కార్యకర్తలు ఏబీవీపీ కార్యకర్తలు, కళాశాలల విద్యార్థులు, పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బంద్ పిలుపుతో మూత పడిన వ్యాపార సంస్థలు



**మంచిర్యాల టౌన్ ఆగస్టు 14 (నినాదం న్యూస్)**
మంచిర్యాల పట్టణ ప్రాంగణంలో హిందువుల ఐక్య వేదికలో హిందూ మత విశ్వాసాన్ని కాపాడాలని నిర్ణయంతో, బంగ్లాదేశ్‌లో హిందువులపై మరియు హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసనగా హిందూ ఐక్యవేదిక సభ్యులు పట్టణంలో గల వివిధ వ్యాపార వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేయాలని పిలుపునిచ్చారు. వ్యాపా రస్తులు సైతం వారి వ్యాపార సంస్థలు ఈరోజు స్వచ్ఛందంగా మూసి వేశారు. బంద్‌లో భాగంగా హిందూ ఐక్య వేదిక సభ్యుల ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తా నుండి మొదలుకొని బెల్లంపల్లి చౌరస్తా వరకు త్రివర్ణ పథకాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. బంద్ పిలుపుతో కొంత మంది చిరు వ్యాపారులు స్వల్ప ఇబ్బంది ఎదుర్కొనక తప్పలేదు. ఎందు కంటే వారికి రోజు వ్యాపారం జరిగితే కానీ కడుపు నిండే పరిస్థితి లేదు. అలాగే పట్టణ ప్రజల సైతం ఆకస్మిక బంద్ తో కొంత ఇబ్బంది పడక తప్పలేదు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కాగజ్ నగర్ ఆగస్టు 14 (నినాదం న్యూస్)**
వివిధ ఆరోగ్య సమస్యల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో ఎల్లాగౌడ్ తోటలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, ఫార్మసీ, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యాధికారులు, వైద్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ కొరకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు.

వీధి కుక్కల దాడికి గురై ఆస్పత్రికి వచ్చే వారికి రేబిస్ టీకాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, ఆవరణ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి నలుగురు డాక్టర్ల నియామకం

**ప్రణవ్ కోరిక మేరకు నలుగురు డాక్టర్లను నియమించిన జిల్లా కలెక్టర్**

**ఏరియా హాస్పిటల్ పై ప్రత్యేక దృష్టి సారించిన ప్రణవ్**

**హుజురాబాద్,జమ్మికుంట ఆసుపత్రుల అభివృద్ధి కొరకు 15 లక్షలు మంజూరు**

**హాస్పిటల్స్ అభివృద్ధి కొరకు మరింత కృషి చేస్తా**



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ ఏరియా హాస్పిటల్‌లో వైద్యులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ త్వరితగతిన వైద్యులను నియమించాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా స్పందించిన కలెక్టర్ ఏరియా హాస్పిటల్‌కు నలుగురు వైద్యులు నియమిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడించారు. ఆసుపత్రులకు నిత్యం అనేకమంది రోగులు వస్తుంటారు,వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని,రాబోయే కాలంలో హుజురాబాద్‌లో ఉన్న అన్ని ఆసుపత్రులకు సిబ్బంది నియమించేలా,వాటిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా మరింత కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి తన వంతు కృషి చేస్తానని ఇప్పటికే ప్రభుత్వం హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు అదనంగా డయాలసిస్ మిషన్లు మంజూరు చేసిందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లకుండా ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన చికిత్స అందే విధంగా డాక్టర్లు వైద్యం అందిస్తున్నారని ఇకపై కూడా నాణ్యమైన వైద్యాన్ని పేదలకు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# ఘనంగా వోడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి యువ నేత ఒడితల ప్రణవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రణవ్‌కు ముందస్తు పుట్టినరోజు వేడుకలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో హుజురాబాద్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు విశేష సేవలు అందించాలని నీకు అండగా పార్టీ మేము ఉంటామని కార్యకర్తలకు అండగా నువ్వు ఉండాలని ప్రణవ్ బాబును దీవించారు. హుజురాబాద్ నియోజకవర్గానికి భవిష్యత్తు నాయకుడివి నువ్వే అని ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్తూ పార్టీ కార్యక్రమాలను విస్తృత పరుస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నీ టీం తోని పని చేస్తూ ముందుకు సాగాలని ఆయన అన్నారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ మంత్రి పొన్న ప్రభాకర్ ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల దీవెనలతో కాంగ్రెస్ పార్టీ సూచన మేరకు పార్టీ అభివృద్ధి కొరకు పనిచేస్తానని భవిష్యత్తులో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్తానని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు నాపై ఎప్పుడూ ఇలాగే ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు అన్నారు. నన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్న నా నియోజ కవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి కమలాపూర్ మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ శంకరపట్నం మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ మంజుల రెడ్డి లింగమూర్తి తో పాటు హుస్నా బాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకి జాతీయ జెండాను అందజేసిన తపాల శాఖ అధికారులు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(నినాదం న్యూస్)**
కొమురం భీమ్ ఆసిఫాబాద్
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పుష్కరించుకొని ఎమ్మెల్యే కోవాలక్ష్మీకి కాగజ్ నగర్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సతీష్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను అందించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రి గజదత్ సింగ్ షేకావత్ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కోవాలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటి పై ఎగర వెయ్యాలని ఆమె అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులను వీరులని స్మరించుకొని వారికి ఘన నివాళులు అర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సతీష్ , తపాలా శాఖ సిబ్బంది గంగాధర్, బాలాజీ, సుధాకర్, మనోజ్, రాకేష్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(నినాదం న్యూస్ )**
ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. కొమరం భీమ్ఆసిఫాబాద్ జిల్లా, రెబ్బెన మండలం. గోలేటిలో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ జెండాల పంపిణీ చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ హర్ ఘర్ తిరంగా పంద్రాగస్టున త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగర వెయ్యాలని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులను వీరులని స్మరించుకొని దేశ ఐక్యత కోసం ప్రతీ ఇంటిపైన జెండా ఎగరవేయాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువులపై దాడులు మారణ హోమం హత్యలుదాడులు అత్యాచారాలు ఆపాలని హిందువులకు ప్రభుత్వం రక్షణ కల్పించెందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథ ఓఢేలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు దుర్గం వసంతరావు, ఆటో యూ నియన్ అధ్యక్షులు బోగారపు ప్రతాప్, లావుడియా సుబ్బారావు, గుల్బం శ్రీనివాస్, ఎర్రం మల్లేష్, బూడిద గోపాలకృష్ణ, నామాల సుధాకర్ అశోక్ రావు, కోట ప్రభాకర్, నాగభూషణం మలిశెట్టి పోశయ్య, బూసి పోశం తదితరులు పాల్గొన్నారు.

# నిత్య 'జనగణమన'కు ఏడేండ్లు

**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం న్యూస్)**
విద్యార్థి దశలో ప్రతి రోజూ జాతీయ గీతాన్ని పాఠశాలలో ఆలపిస్తాం. కానీ, ఆ దశ దాటిన తర్వాత మాత్రం జాతీయ గీత ఆలాపన క్రమంగా తగ్గుతోంది. పంద్రాగస్టు, జనవరి 26న రెండు సందర్భాల్లో మాత్రమే జెండా వందనం సందర్భంగా ఆలపిస్తుంటాం. అలా కాకుండా ప్రతి రోజూ జాతీయ గీతాన్ని ఆలపించాలనే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలో నిత్య 'జన గణ మన' కార్యక్రమానికి అప్పటి సీఐ పింగిళి ప్రశాంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. తెలుగు వారైన పింగళి వెంకయ్య జాతీయ పతాక రూపశిల్పి కాగా, పోలీస్ అధికారి పింగిళి ప్రశాంత్‌రెడ్డి ప్రజల్లో దేశభక్తిని పెంచేందుకు జాతీయ గీత ఆలాపన కార్యక్రమాన్ని ప్రారంభించి తన వంతు కృషి చేస్తున్నారు.

**నిత్య 'జన గణ మన'కు ఏడేండ్లు :** జమ్మికుంట పట్టణంలో నిత్య 'జనగణమన' కార్యక్రమాన్ని 2017 ఆగస్టు 15న అప్పటి జమ్మికుంట పట్టణ సీఐ పింగళి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. జమ్మికుంట పేరును జిల్లాలు రాష్ట్రాలు దాటి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చారు. ప్రస్తుతం జమ్మికుంట పట్టణ సీఐగా పనిచేస్తున్న వరగంటి రవి ఈ నిత్య జనగణమన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు సహకారాలు అందిస్తున్నారు.

**మదిలో మెదిలిన ఆలోచనకు రూపమిచ్చిన మనసున్న ఆఫీసర్**
అక్షరాస్యులతో పాటు నిరక్షరాస్యులకూ జాతీయ గీతాలాపన గురించి అవగాహన నిత్య 'జన గణ మన' కార్యక్రమం ద్వారా కలిగింది. రెండు వైపులా పదునున్న కత్తి మాదిరి వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ..ప్రజల్లో ఆలోచన రేకేత్తించేలా చక్కటి ప్రోగ్రాం నిర్వహించాలనే ఆలోచన వచ్చింది మొదలు..ఆచరణలో చేసి చూపించారు పింగి ళి. పోలీస్ అధికారిగా తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూనే జనంతో విస్తృతమైన సత్సంబంధాలు కలిగి..వారిని మంచి వైపు నడిపించేలా అడుగులు వేశారు. జమ్మికుం ట పట్టణం పేరును ఆదర్శ పట్టణాల జాబితాలో చేర్చి..జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ కీర్తి గడింపజేశారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

### కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన 'పింగిళి'







**దేశభక్తికి కేరాఫ్ జమ్మికుంట**
దేశభక్తికి ఆలవాలం 'జమ్మికుంట' పట్టణం.. "జమ్మికుంట అంటేనే దేశభక్తులు" అనేంతలా పోలీస్ అధికారి ప్రశాంత్‌రెడ్డి మార్చారు. పట్టణ ప్రజలు సైతం పోలీసులకు సహకరిస్తూ..కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. జాతీయ గీతాలాపనతో క్రమంగా క్రైం రేటు కూడా తగ్గిందని పోలీస్ అధికారి పింగిళి వెల్లడించారు. స్వాతంత్ర్యం రాక మునుపు నాలుగు గోడల మధ్య దొంగ చాటుగా బ్రిటీష్ వారి ఆంక్షల నేపథ్యంలో జాతీయ గీతాలాపన ఉండేదని కానీ, ఇప్పుడు నడీ రోడ్డు మీద స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ జనం 'జాతీయ గీతం' ఆలపిస్తుంటే ప్రతి ఒక్కరి రోమాలు దేశ భక్తితో నిక్కబొడుచుకుని..నర నరాన జాతీయ భావం ఉప్పొంగేలా తన వంతు ప్రయత్నం పింగిళి చేశారు.

**సేవా కార్యక్రమాల్లో ముందున్న పింగిళి**
పోలీస్ ఆఫీసర్ పింగిళి ప్రశాంత్‌రెడ్డి.."సొంత లాభం కొంత మానుకుని ఇరుగు వారి కోసం పాటు పడు..తోడు పడు" అనే వాక్యాలను ఆచరణలో పాటిస్తారు. 'పిరికెడు బియ్యం –పట్టెడన్నం(దోసిటి బియ్యం)', 'పుస్తకానికి పునర్జన్మ' అనే పేర్లతో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జమ్మికుంట పట్టణ పోలీస్ ఆఫీసర్‌గా పని చేసిన టైంలో విద్యా సంస్థల్లోని విద్యార్థుల చేత ప్రతి రోజూ దోసిటి బియ్యం తీసుకొచ్చి.. ఒక చోట కలెక్ట్ చేయించారు. ఒక నెల తర్వాత పోగైన ఆ బియ్యాన్ని విద్యార్థుల చేతనే అనాథలకు, అవసరమైన వారికి అందించారు. తద్వారా విద్యార్థుల హృదయ మనోఫలకాలపైన చిన్నతనంలోనే సేవా దృక్పథాన్ని నాటే ప్రయత్నం పింగిళి ఆచరణాత్మకంగా చేశారు. పౌరుల్లో దేశభక్తిని నింపుతూ..సేవా కార్యక్రమాలు చేపడుతూ.. ఆదర్శ వంతమైన అధికారి బృహత్తర కార్యక్రమాలకు పింగిళి తన వంతు ప్రయత్నాలు చేశారు. జమ్మికుంట నిత్య జాతీయ గీతాలాపనను ఆదర్శంగా తీసుకుని..ఆ తర్వాత జగిత్యాల, గోదావరి ఖని, మెట్‌పల్లి, హర్యానా లోని బనక్‌పూర్, షోలాపూర్, జమ్మూ కశ్మీర్, కేరళ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి చోట్లలో నిత్య 'జన గణ మన' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం విశేషం.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

**అల్వాల్, ఆగస్టు 14( నినాదం న్యూస్):** పేద ప్రజల వైద్య పరమైన ఆర్థిక సహాయం ఎంత ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్పల్లి లోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, కార్పోరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.లబ్ధిదారుల వివరాలుఅల్వాల్ డివిజన్ కు చెందిన శ్రీధర్ కు 60,000, చందారాణి కి 10,500, రజనీకాంత్ కు 55,500, నిఖిత కు 14,000, చంద్రకళ కు 60,000, ఆనంద్ రావు కు60,000,వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన క్రిష్ణా రెడ్డి కు15000,మచ్చ బొల్లారం డివిజన్‌కు చెందిన విక్రమ్‌కు 45,000, వెంకటాపురం డివిజన్‌కు చెందిన విజయకు 33,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, రాజేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు









## మిత్రుని కుటుంబానికి సాయం



**మునగాల,ఆగస్టు 14 (నినాదం న్యూస్):** మునగాల మండలం పరిధి లోని తాడువాయి గ్రామానికి చెందిన నాగార్జునపు మధు జూలైలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. అతనితోపాటు చదువుకున్న మునగాల బాల్యమిత్రులు బుధవారం మధు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ 1998-1999 సంవత్సరం వరకు మాతోపాటు స్కూల్లో చదువుకున్న మా ఆత్మీయ మిత్రుడు నాగార్జునపు మధు ఆకస్మిక ప్రమాదంలో మరణించటం చాలా బాధాకరం.... మధు కుటుంబానికి భరోసాతో పాటు, ఆర్థికంగా చేయూత నివ్వటానికి మునగాల గ్రామ బాల్య స్నేహితులుగా... అందరం కలిసి 32,500 జమ చేసి మధు భార్య రమ్య కుటుంబ సభ్యుల సమక్షంలో నగదును అందజేశామని తెలిపారు. అదేవిధంగా మధు కుటుంబ సభ్యులకు భరోసాగా నిలుస్తామని తెలిపారు.


































## కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థినులకి
### సిఎస్ఆర్ కార్యాచరణలో భాగంగా ఉపకారవేతనాలు



హైదరాబాద్, (నినాదం న్యూస్) : కెనరా బ్యాంకు దక్షిణ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ అబిడ్స్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్విద్యా జ్యోతి పథకం క్రింద జెడ్పిహెచ్ పీర్జాదిగూడ పాఠశాల విద్యార్థినులకి సిఎస్ఆర్ కార్యాచరణలో భాగంగా ఉపకారవేతనాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ కార్యాలయం డిజియం కృష్ణకాంత్రాయ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పిహెచ్ పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్రాంతీయ కార్యాలయం సిబ్బంది, విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగింది. డిజియం కృష్ణకాంత్రాయ్ బాలికా విద్యా ప్రాముఖ్యత గురించి ఇంకా దాని వల్ల సమాజానికి జరిగే ప్రయోజనం గురించి వివరించారు. బాలికా విద్యకి సంబంధించి కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలు ప్రస్థావించారు.










### GRADIENTE INFOTAINMENT LIMITED

CIN : L66120TG1992PLC014317 #306, 3rd Floor, Mayfair Gardens Banjara Hills, Road No 12, Hyderabad- 500034

EXTRACT OF STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE 2024

| Sl No | Particulars | Quarter Ended | | | Year Ended |
|---|---|---|---|---|---|
| | | 30/06/2024 | 31/03/2024 | 30/06/2023 | 31/03/2024 |
| | | Un Audited | Audited | Un Audited | Audited |
| 1 | Total income from the operations | 790.62 | 421.63 | 127.67 | 912.33 |
| 2 | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 114.15 | 76.50 | 82.57 | 137.18 |
| 3 | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/ or Extraordinary items) | 114.15 | 76.50 | 82.57 | 137.18 |
| 4 | Net Profit / (Loss) for the period after tax from Continuing Operations | 114.15 | 40.83 | 82.57 | 101.51 |
| 5 | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 114.15 | 40.83 | 82.57 | 101.51 |
| 6 | Paid-up Equity share capital of Rs. 10 each | 8421.17 | 8421.17 | 2251.74 | 8421.17 |
| 7 | Earnings Per Share of Rs 10/- each (for continuing and discontinued operations) (a)Basic (in Rs) (b)Diluted (in Rs) | 0.14 0.14 | 0.05 0.05 | 0.37 0.37 | 0.12 0.12 |

Notes:
1. The above financial results for the quarter ended 30th June 2024 were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meeting held on 14.08.2024.
2. The above is an extract of the detailed format of unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Statement of unaudited Financial Results are available at the web sites of the company and Calcutta Stock Exchange Limited at (https://www.gradientinfotainment.com, and www.cseindia.com respectively).

For GRADIENTE INFOTAINMENT LIMITED

Place: Hyderabad
Date: 14-08-2024

Sd/-
Vimal Raj Mathur
Managing Director
DIN:03138072

## యశ్ టాక్సిస్ చిత్రంలో
## అక్షయ్ ఒబెరాయ్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ అక్షయ్ పోస్ట్ పెట్టారు. ఆయన్ని టీమ్లోకి ఆహ్వానిస్తూ మూవీ యూనిట్ పంపిన లెటర్ను షేర్ చేశారు. 'మీలాంటి ప్రతిభావంతులైన నటులతో కలిసి పనిచేసేందుకు 'టాక్సిక్' టీమ్ ఆసక్తిగా ఉంది' అంటూ అక్షయ్ను ప్రాజెక్ట్లోకి ఆహ్వానించింది మూవీ యూనిట్. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకు ఇందులోని నటీనటులు గురించి వెల్లడించలేదు. మొదటిసారి అక్షయ్ భాగమైనట్లు తెలుపుతూ పోస్ట్ చేయడంతో అభిమానులు సంబరపడుతు న్నారు. ఈ ఏడాదిలో పలకరించిన అక్షయ్.. 'టాక్సిక్'తో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వను న్నారు. యశ్ నటిస్తోన్న 19వ చిత్రమిది. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.











## ప్రభాస్ సినిమాలో నేను లేను : అభిమానులకు షాకిచ్చిన మృణాల్ ఠాకూర్

వరుస విజయాలతో జోష్ మీదున్నారు ప్రభాస్. ఆయన హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ సం'సన 'సీతారామం' బ్యూటీ మృణాల్ నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. ప్రభాస్తో మృణాల్ ఉన్న ఫొటోను ఇన్స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. 'ఇది హను రాఘ వపూడి చిత్రం ఫస్ట్లుక్' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్పై మృణాల్ స్పందించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్స్టాప్ పెడుతున్నం దుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్లో లేను' అని కామెంట్ చేశారు. దీంతో రూమర్కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అనే చర్చ మరోసారి మొదలైంది. హను రాఘవపూడి దర్శ కత్వంలో ప్రభాస్ హీరోగా ఓ పీరియాడికల్ డ్రామాగా ఈ చిత్రం రానుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్క నుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు సంబం ధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 17న రానున్నట్లు తెలుస్తోంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741